నమస్తే తెలంగాణ

జోగులాంబ గద్వాల వనపర్తి

5 | మహబూబ్‌నగర్, ఆదివారం 30 మార్చి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

వనపర్తిలో జరిగిన ఉత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వేదికపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ దేశపతి, బీఆర్ఎస్ నాయకులు, కవులు, కళాకారులు

ఆదర్శప్రాయుడు దాశరథి

- తెలంగాణ ఉన్నంత కాలం ఆయన ఉంటారు
- సమాజ చైతన్యానికి రాజీలేకుండా రచనలు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- తెలంగాణ అస్థిత్వంలో ప్రత్యేక ముద్ర : దేశపతి
- దాశరథి వ్యాసాలను ప్రచురించాలి : ఆర్ఎస్పీ

వనపర్తి (నమస్తే తెలంగాణ)/వనపర్తి టౌన్, మార్చి 29 : తెలుగు సాహిత్యంలో సమాజ చైతన్యానికి రాజ్యంపై రాజీలేకుండా మహాకవి దాశరథి కృష్ణమాచార్య ఎన్నో రచనలు చేశారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దాచల క్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో దాశరథి కృష్ణమా చార్య జయంతి వేడుకలను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అధ్య క్షత తెలంగాణ సాహితీ కళా వేదిక, తెలంగాణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. దాశరథి జయంత్యుత్సవాలకు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాసులు, బీఆ డ్స్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, ప్రొఫెసర్ కోటేశ్వర్‌రావు, శర త్ చంద్ర, శివకుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ హాజరయ్యారు. ముందుగా దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించా రు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. అతితక్కువ కాలంలో ఎక్కువ రచనలు చేశారని 50ఏండ్ల పాటు సాహిత్యంలోనే ఉన్నారని, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్ట్ బాడీలో పనిచేశారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం దాశరథికి నిజమైన నివా ళులర్పిం చిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉన్నంత వరకు దాశరథి పేరు ఉంటుందన్నారు. తెలంగాణ సమాజం ఉన్నంత వరకు దాశరథి చిరస్మర ణీయుడిగా ఉంటారని పేర్కొన్నారు. కళలను నెరవేర్చడం లాంటి మహా యుద్ధమే తెలంగాణ సంగ్రామమని, కరవు కాటకాల నంచి తెలంగా ణను దూరం చేసి సస్య శ్యామలమైన తెలంగాణను ఆవిష్కరించేలా దాశరథి రచనలు, కవితలు అద్దం పట్టాయన్నా రు. దురదృష్టవశాత్తు నేడు తాత్కాలిక మైనఒడిదుడుకుల్లో మన పయనం కొన సాగుతుందన్నారు. అయినా తట్టుకుని, నిల బడి మళ్లీ సమాజాన్ని, ప్రజలను నిలబెట్టి అజేయమైన శక్తిగా ఎదగడంలో భాగంగానే దాశరథి జయంతి సభ అంటూ నిరం జన్‌రెడ్డి పేర్కొన్నారు. దాశరథి జీవితకాలంలో పురస్కారాలు ఎన వేవని, 50 ఏండ్ల సాహిత్యంలో ఎక్కడా రాజీ పడకుండా అద్భుతమైన రచనలను చేసి దాశరథి ఆదర్శనీయంగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు ఆయన ఉంటారని, ప్రతి ఒక్కరూ దాశరథిని స్మరిం చుకోవడం తెలంగాణలోని ప్రతి పౌరుడి బాధ్యగా పేర్కొన్నారు. సభలో దాశర థిని గుర్తు చేసుకొని మంత్రి నిరం జన్‌రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు.

తెలంగాణ వేదన ఎలుగెత్తి చాటారు : దేశపతి

తెలుగు కవిత్వాన్ని సుసంపన్నం చేస్తూ.. తెలంగాణ అస్తిత్వాన్ని దాశరథి కవిత్వం పురివిప్పి నాట్యం చేసిందన్నారు. ఉన్నతమైన భావాలు, ఉదాత్త మైన ఆశయాలు, విప్లవకారుడు, అనువాదకుడు, ఆకాశవాణి ప్రవక్త, విఖ్యాత సినీ గేయ రచయిత దాశరథి అంటూ దేశపతి వివరించారు. తెలుగు సాహిత్యంలో తెలంగాణ అస్థిత్వం గురించి దాశరథి ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, తెలంగాణ సమాజం ఆత్మావలోకనం చేసుకోవాల్సిన గొప్ప వ్యక్తి ఆయనన్నారు. తెలంగాణ వేదనని తన కవిత్వం ద్వారా బయటి ప్రపంచానికి వెలుగెత్తి చాటిన అత్యంత ధైర్యశా లి దాశరథిని కొని యాడారు. ఆయన కవిత్వంలో తెలంగాణ అస్థిత్వం పురివిప్పి నాట్యం చేసిందన్నారు. తెలంగాణ పోరాటం యావత్తు ప్రపంచాన్ని ఆకర్షించిందని, రష్యా, అమెరికాలాంటి దేశాలను సహితం తెలంగాణ ఉద్యమం వైపు చేసిందన్నారు. రష్యా దేశంలోని ఓ కవి, అలాగే కశ్మీర్‌లోని మరో కవి తెలంగాణ ఉద్యమాన్ని తమ కవిత్వాల ద్వారా వెలుగెత్తే పరిస్థితి దాశరథి వంటి వ్యక్తుల వల్లే సాధ్యమైందని చెప్పారు. ఎందరో కవులు, కళాకారులకు జన్మనిచ్చిన గడ్డ వనపర్తి అని, సారస్వత గిరి శిఖరం సురవరం ప్రతాపరెడ్డి పుట్టిన గడ్డ వనపర్తి ప్రాంత మన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి ఆధ్వర్యంలో కవులు, కళాకారులను జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ వన పర్తి చరిత్రను పెంచుతున్నారన్నారు.

పుట్టిన గడ్డ వైభవాన్ని చాటారు : ఆర్ఎస్పీ

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. తన బాల్యంలో దాశరథి కృష్ణమా చార్య గురించి ఏ తెలుగు టీచర్ బోధించ లేదన్నారు. తెలంగా ణలో పుట్టి తెలంగాణ గడ్డ వైభవాన్ని దక్షిణ భారత డేమంతటా చాటి చెప్పారన్నారు. చదువుకునే రోజుల్లో తెలంగాణ కవుల గురించి తెలుసుకునే అవకాశమే లేదని, దాశరథి సినిమా పా టలు వింటుంటే ఆయనే రచనలు చేశారా అని ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. తెలంగాణ కవులు, కళాకారుల గురించి చర్చ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. టెక్నాలజీకి దూరంగా రోజుకు ఒకగంట పుస్తకాలను చదవాలన్నారు. దాశరథి రాసిన వ్యాసాలను సంపుటిగా పుస్తకా ముద్రణ చేయాల్సిన అవ శ్యకత ఈ గడ్డపై ఉందని, అందుకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నడుం కట్టాలని కోరారు. అనంతరం ప్రొఫెసర్ కోటేశ్వరరావు మాట్లా డుతూ.. తాను బ్రాహ్మణ కుటుం బంలో జన్మించినా నిత్యం శ్రమ జీవుల చెమట చుక్కలు, దళిత పీడిత, బడుగు, బల హీనవర్గాల చైతన్యాన్ని తన కవిత, రచనలతో చైతన్యం చేశారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వాకటి శ్రీధర్, పలుస రమేశ్‌గౌడ్, పలుస శంక ర్‌గౌడ్, బలరాం, కవులు బాలరాం, సుబ్బయ్య, శంకర్‌గౌ డ్‌తోపాటు మేధావులు, కళాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేశపతి, ఆర్ఎస్ ప్రవీణ్

దగా చేసిన దోస్త్

- ప్లాన్ ప్రకారమే దారి దోపిడీ
- ఐఫోన్, రూ.15వేల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 29 : వనపర్తి జిల్లాలోని గోపాల్‌పేట మండలంలో దారిదోపిడీకి పాల్పడిన దొంగలను పట్టుకొని రూ.80వేల విలువ గల మొబైల్ ఫోన్, రూ.15వేల నగదు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడిం చారు. గద్వాల పట్టణానికి చెందిన షేక్ అహ్మద్ తన స్నేహితులు కేటీదొడ్డికి చెందిన బోయ ఆంజనేయులు, రాంజీని తోడుగా తీసు కొని 26న విజయవాడకు తన సోదరుడి వద్దకు కారులో తీసు కెళ్లాడు. షేక్ అహ్మద్ మిర్యాల గూడలోని తన మేనమామ నవాజ్ వద్ద ఉన్న తమ్ముడు ఇర్ఫాన్‌ను కలిసి అతడి వద్ద ఉన్న రూ.80వేల విలువ గల ఐఫో న్‌ను తీసుకొని తిరుగు పయ ణ ము య్యాడు. కాగా, షేక్ అహ్మద్ వద్ద ఉన్న నగదు, ఐఫో న్‌ను కాజేయాలని కారులో అతనితో పాటు ఉన్న ఆంజనేయులు, రాంజీ పథకం పన్నారు. గోపా ల్‌పేట మండలం బుద్ధారం గ్రామంలో ఉంటున్న రామాంజనేయులు మామ రాజేశ్‌కు విషయం చెప్పారు. రాజేశ్ తన స్నేహితు ల్తె విజయ్‌కుమార్, సల్మాన్, అశో క్ సహాయంతో ఈ 27న షేక్ అహ్మద్ కారులో తిరుగు ప్రయాణం అవుతుండగా, బుద్ధారం నుంచి చిట్యాల రోడ్డులో వనపర్తి వెళ్తుండగా ఉదయం 3:30 గంటల సమయంలో స్కూటీపై అడ్డగించారు. షేక్ అహ్మద్ వద్ద గల రూ.15వేల నగదు, రూ.80వేల విలువ చేసే ఐఫో న్‌ను దొంగతనం చేశారు. అనుమానం రాకుండా రామాం జనేయులు ఫోన్ కూడా లాగేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టి కాల్ డేటా ఆధారంగా నిందులను పట్టుకున్నారు. ఈ కేసులో 4 మొబైల్ ఫోన్లు, స్కూటీ, రూ.15వేలు, ఐఫోన్‌ను స్వాధీనం చేసు కొని నిందితులను రిమాండ్‌కు తరలిం చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు ఛేదనలో కృషి చేసిన వనపర్తి సీఐ కృష్ణయ్య, గోపా ల్‌పేట ఎస్సై గణేశ్‌కుమార్, షీటీమ్ ఎస్సై రామరాజు, కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఆంజనేయులు, మురళి, సిబ్బందిని అభినందించారు. సమా వేశంలో అదనపు ఎస్పీ ఉమా మహేశ్వరరావు, డీఎస్పీ వెంక ట్రేశ్వరావు తదితరులున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

భూ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)పై కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని, ప్రజల నుంచి ఎలాంటి రుసుం వసూలు చేయమని, పూర్తిగా ఉచితంగా ధ్రువీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ప్లేట్ ఫిరాయించింది. పేద, మధ్య తరగతి కుటుంబాలపై రూ.లక్షల భారం మోపుతున్నది. ఖజానాను నింపుకోవడమే లక్ష్యంగా క్రమబద్ధీకరణకు ముందడుగు వేస్తున్నది. ఈ క్రమంలో ప్లాట్ల ధరకు మించి రెగ్యులరైజ్ ఫీజు వసూలు చేస్తుండడంతో యజమానులు బెంబేలెత్తి పోతున్నారు. పండుగల వేళ ఇదేం బాదుడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే ఫీజులు తగ్గించడంతోపాటు ఎల్ఆర్ఎస్ గడువు కూడా పొడిగించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

– మహబూబ్‌నగర్, మార్చి 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

ఎల్ఆర్ఎస్

తిరకాసు

పాట్ల ధర కన్నా ట్యాక్స్ ఎక్కువ

ఖజానా దివాలా తీయడంతో ఆదాయం కోసం సర్కార్ అడ్డదారులు తొక్కుతున్నది. ప్లాట్ల క్రమ బ్ధీకరణ పేరుతో రాష్ట్ర సర్కార్ ఎల్ఆ ర్ఎస్ స్కీంను తెర మీదకి తీసుకొచ్చింది. ఈనెల 31 వరకు గడువు పెట్టి 25% రాయితీని ప్రక టించింది. మున్సిపాలిటీ నగర పాలక సంస్థల్లో అక్రమంగా వెలిసిన వెంచర్లలో ప్లాట్లు తీసుకున్న యజమానులు నష్టపోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం తీసు కొచ్చిన ఈ స్కీంను కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయ మార్గంగా మలు చుకున్నది. ప్లాట్లు కొన్న యజమానులకు స్కీం క్రమ బ్ధీకరణ పేరుతో వస్తున్న చలాన్లు దిమ్మ తిరు గేలా ఉన్నాయి. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో, పాలమూరు నగరపాలక సంస్థలో ఇదే పరిస్థితి నెలకొన్నది. ప్లాటు కొన్న ధర కన్నా రెగ్యుల ర్జేషన్‌కు అధికంగా వసూలు చేస్తుండడంతో జనం మండిపడుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఒకటి ఉండగా, ఇక్కడ చూపిస్తున్న ఫెనాల్టీలు మరోలా ఉండడంతో చాలా మంది నిరాసక్తత కనబరుస్తున్నారు. అయితే ఎక్కడ రాయితీ రాదేమోననే ఆందో ళనతో కొంతమంది కట్టుకుం టున్నారు. ప్రభుత్వం ఆశిం చిన స్థాయిలో ఏ మున్సిపాలిటీలోనూ డా ప్లాట్ల రెగ్యుల ర్జేషన్ కోసం వసూలు కావడం లేదని తెలుస్తోంది. మరోవైపు ప్లాట్లు కొన్న యజమానులు ఎల్ఆ ర్ఎస్ విషయంలో ఎవరిని అడిగి తెలుసుకోవాలో అర్థంకాక మున్సిపా లిటీల చుట్టూ తిరు గతున్నారు.

ప్లాట్ల ధరకు మించి రెగ్యులరైజేషన్ ఫీజు..

మహబూ బ్‌నగర్ నగరపాలక సంస్థతోపాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కొన్న ప్లాట్ల ధర కన్నా రెగ్యులరైజేషన్ ఫీజు ఎక్కువ వస్తుండడంతో జనం లబోది బోమంటున్నారు. ఉదాహర ణకు మహబూబ్‌నగర్ పట్టణంలో 1990 సంవత్సరంలో కొన్న ప్లాటు ధర రూ.35,000 కాగా, ప్ర స్తుతం అదే ప్లాటు రెగ్యుల ర్జేషన్ చేసుకోవాలంటే రూ.లక్షకు పైగానే అవుతున్నది. నిబంధనల ప్రకారం అప్పటి మార్కెట్ వ్యాల్యూ ఆధారంగా 14% ఫీజు వసూలు చేయాల్సి ఉండగా, ప్రస్తుతమున్న మార్కెట్ వ్యాల్యూను లెక్కించి ఫీజు వసూలు చేస్తుండడంతో ప్లాటు ధర కన్నా ఫీజే ఎక్కువ అవుతున్నది. రెగ్యుల రైజేషన్‌తోపాటు ఇల్లు కట్టుకోవాలంటే ప్లాట్ ఏరియాను బట్టి ఇతర ఫీజులు కూడా నిర్ణయిం చాలి. ఈ ఫీజు ఇల్లు కట్టుకు నేందుకు అనుమతి తీసుకునేటప్పుడు చెల్లించాల్సి ఉంటుంది. దీన్ని కూడా ముందుగానే చెల్లిస్తే 25శాతం రాయితీ వస్తుండడంతో ఆ దిశగా జనం కట్టుకోవాలని ఉత్సాహం చూపిస్తున్నా ఆన్‌లైన్‌లో కనిపిస్తున్న ఫీజు చుక్కలు చూపిస్తోంది. దీంతో జనం కట్టకుండా వది లేస్తున్నారు.

మహబూబ్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయం

- రాయితీ అంటూ రెండింతలు వసూలు
- బాదుడును చూసి జనం బెంబేలు
- స్థలం యజమానుల నిలువు దోపిడీ
- ఆదాయం కోసం పాట్లు
- నోరుమెదపని మున్సిపల్ అధికారులు
- ధర తగ్గించి.. గడువు పెంచాలని డిమాండ్
- క్రమబద్ధీకరణలో మాటతప్పిందని ఆగ్రహం

గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి..

మున్సిపాలిటీల్లో అనేక గ్రామాలు విలీనమ య్యాయి. అప్పట్లో ప్లాట్లు తక్కువ ధరకు కొను గోలు చేశారు. గజం ధర బహిరంగ మార్కెట్లో రూ.100 నుంచి రూ.600 వరకు కొను గోలు చేశారు. ప్రస్తుతం మార్కెట్ వ్యాల్యూ రూ.1,000 నుంచి రూ. 6,000ల వరకు ఉన్నది. వాస్తవంగా నిబం ధన ప్రకారం ప్లాట్ కొన్న రోజు ఉన్న మార్కెట్ వ్యాల్యూ ప్రకారం 14శాతం రెగ్యులరైజేషన్ ఫీజు రావాలి. కానీ అందుకు భిన్నంగా ప్రస్తుతం ఉన్న మార్కెట్ వ్యాల్యూ ప్రకారం ఫీజు వసూలు చేస్తుండడంతో ప్లాటు ధర కన్నా ఎక్కువ అవుతుండడంతో గ్రా మాల్లో కూడా చాలా మంది రెగ్యులరైజ్ చేసు కోవ డానికి ముందుకు రావడం లేదు. అయితే మున్సిపా లిటీలో విలీనం కావడం వల్ల భవిష్యత్‌లో ఈ ప్లాట్‌లో ఇల్లు కడితే ఇబ్బందులు తప్పవని భావించి కట్టడానికి వెళ్లినా ఫీజులు మతిపోగొ డుతుండ డంతో అవాక్కవుతున్నారు.

జవాబుదారీతనమేదీ?

ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో ప్లాట్ల రెగ్యుల రైజేషన్ కోసం జనం ఉత్సాహం కని పిస్తున్నా నిబంధనలకు విరుద్ధంగా వస్తున్న ఫీజులతో బెంబేలెత్తుతున్నారు. రెగ్యుల ర్జేషన్ చేసుకునే విషయంలో సందేహాలు ఎవరిని అడగాలో తెలియక తికమక పడుతున్నారు. ఆయా చోట్ల ఆఫీసర్లు తమకు తెలియదంటే తమకు తెలియదని తప్పిం చుకుం టున్నారు. జవాబుదారీతనం లేక పోవడంతో ప్రజలు అధికారులు, సర్కారు తీరుపై మండిప డుతున్నారు. దీంతో ఇప్పటి వరకు టార్గెట్‌లో కనీసం 20 శాతం కాలేదని తెలిసింది.

పండుగల వేళ ఇదేం బాదుడు..

మార్పు, మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే పండుగ పూట రెగ్యుల ర్జేషన్ స్కీం పెట్టి జేబులు ఖాళీ చేస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి. ఉగాది. రంజాన్ పెద్ద పండుగలు ఉండడంతో ఎల్ఆ ర్ఎస్ పేరుపై ముక్కు పిండి వసూలు చేసే కార్యక్రమానికి సర్కారు పూను కోవడంపై విమర్శలు వస్తున్నాయి. గడువును పెంచాలని, ప్లాట్ యజమానులకు సందేహాలను నివృత్తి చేసి న్యాయబద్ధంగా వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందో ళలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగ ర్‌కర్నూల్, మార్చి 29 : అల్లా దీవెనలు ప్రతిఒక్కరిపై ఉండాలని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఫలించాలని నాగ ర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్స్ హాల్‌లో రంజాన్ పండగ సందర్భంగా నియో జవర్గ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతిఒక్కరూ పాటిం చాలన్నారు. సర్వమ తాలను బీఆ డ్స్ సమానంగా చూస్తుందన్నా రు. కేసీఆర్ సర్కారులో పేద ముస్లింలకు రంజాన్ తోఫా, మసీదు ఇమామ్, మౌజాన్లకు పారి తోషికం అందిచినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ సర్కారు పండుగను పట్టించుకోక పోవడం దురదృష్టకరమన్నారు. రాబోయే రోజుల్లో మంచి రోజులు వస్తాయన్నారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మత పెద్దలకు స్వీటు తినిపిస్తున్న మర్రి జనార్దన్‌రెడ్డి

అర్హులకు రుణమాఫీ చేయాలి

- సింధనూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట రైతుల నిరసన
- వరంగల్ డిక్లరేషన్ హామీ పత్రాలతో ఆందోళన
- రైతులను నిండా ముంచిన రేవంత్ సర్కారు
- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

బ్యాంక్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

అయిజ, మార్చి 29 : అధికారంలోకి రాకముందు ఉరుకుండ్రి రూ.2లక్షల రుణం తెచ్చుకోండ్రి.. నేను అధికారంలోకి వచ్చినెంటనే మాఫీ చేస్తానంటూ గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా.. కొంతమందికే రుణమాఫీ చేసి చాలా మందికి పంగనామాలు పెట్టాడని రైతులు మండిపడుతున్నారు. శనివారం మండలంలోని సింధనూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట రూ.2లక్షల రుణమాఫీ బేషరతుగా చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ డిక్లరేషన్ పత్రాలను ప్రదర్శిస్తూ రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు దేవేందర్ రెడ్డి, కుర్వ తిమ్మప్ప, తెలుగు దేవేందర్, ఉరుకుందమ్మ తదితరులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అనేక కొర్రీలు పట్టి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. ఏడాది నుంచి రుణమాఫీ చేస్తామని చెబుతున్నప్పటికీ ఆచరణలో పెట్టడం లేదని మండిడ్డారు. ప్రతి రోజూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా తమను పట్టించుకోవడంలేదని వాపోయారు. ఎంతకాలం రైతులను మోసం చేస్తారని మండిపడ్డారు. రైతులను మోసం చేసినోళ్లు బాగుపడరని శపించారు. సింధనూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో అయిజ మండలంలోని సింధనూర్, కుటుకనూర్, టీటీదొడ్డి, కొత్తపల్లి, బైనపల్లి, మూగోనిపల్లి, గట్టు మండలంలోని హిందువాసి, బోయిలగూడెం, లింగాపురం, చమన్‌కాన్‌దొడ్డి, రాయచూర్ జిల్లాలోని తల్మారీ గ్రామాల్లోని దాదాపు 2,800 మంది రైతులు రుణాలు పొందగా, కేవలం 2,100 మంది రైతులకు రూ.15.50కోట్ల రుణమాఫీ జరిగిందని, మరో 700మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ కావాల్సి ఉందని తెలిపారు. ఆరుగాలం వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న తమకు రైతు భరోసా అంతంత మాత్రం విడుదల చేసిందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక, రైతు భరోసా రాక అష్టకష్టాలు పడుతున్నామని, ఇప్పటికైనా నిబంధనలు తొలగించి ప్రతి రైతుకు రూ.2లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

రైతుభరోసా ఇవ్వని కాంగ్రెస్..

కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను నిండా ముంచిందన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువని, 65ఏండ్లలో కాంగ్రెస్ సర్కారు అలసత్వంతో ఎంతో మంది రైతులు కరవుతో అల్లాడిపోయారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే కుట్ర, నయవంచన, మోసం, దగా అని తెలిపారు. ఎన్నికల మెనిఫెస్టోలో రైతుభరోసా పథకం కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ.12వేలకు తెచ్చి అవి కూడా ఇవ్వడం చేతగావడం లేదన్నారు. నెలాఖరు వరకు ఐదెకరాల వరకు వేస్తామని హామీ ఇచ్చినా నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయకుండ కాలయాపన చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో రైతులు దేవేందర్‌రెడ్డి, తిమ్మప్ప, దేవేంద్ర, తులసిగౌడ్, జమ్మన్న, రామన్న, రంగన్న, రాజు, నడిపెన్న, ఉరుకుందమ్మ, పార్వతమ్మ, కోటి, వీరేశ్, నరసింహులు, మాధవ్ ఉన్నారు.

నవ వసంతం



- షడ్రుచుల సమ్మేళనమైన పండుగకు అంతా సిద్ధం
- శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు.. నేటి విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం

కొల్లా పుల్, మార్చి 29 : ఉగాది తెలుగు వారి పండుగ మాత్రమే కాదు.. యుగ ఆరంభం అని చెప్పొచ్చు. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి రోజు తెలుగు సంవత్సరం మారుతున్నది. వేద పండితులు గ్రహ నక్షత్రాల మేరకు పేర్ల బలం తోపాటు పంటల బలాన్ని సంవత్సర కాలం భవిష్యత్తుకు సంబం ధించి పంచాంగం ద్వారా వివరిస్తుంటారు. అయితే తెలుగు వారు వైభవంగా జరు పుకొనే ఉగాదికి సృష్టి మనుగడతో సంబంధం ఉందని పురా ణాల ద్వారా తెలుస్తున్నది. బహ్మదేవుడు సృష్టి ఆరం భించిన రోజే తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుంది. బ్రహ్మదేవుడు గ్రహ నక్షత్రాల గమనంతో సృష్టిని ప్రారంభించడంతో యుగం ప్రారంభమైందని ఆధ్యాత్మికవా దులు నమ్ముతారు. అందుకే ఎంతో విశిష్టత కలిగిన చైత్ర శుద్ధ పాడ్యమి రోజు ప్రతి తెలుగు ప్రజలు ఇండ్లను శుభ్రం చేసు కొని ప్రతి గడపకూ మామిడి తోరణాలను అలకరిస్తారు. తల సాన్నాలను ఆచరించి.. కొత్త దుస్తులు ధరించి, పశు సంపదను సుందరంగా అలంకరించడం తోపాటు తమ వ్యవసాయ పొలాల్లో ఈ ఏడాది ఎవరి పేరు బలం బాగుం టుందో వారి చేత కొద్దిసేపు పని చేయించడం ఆనవాయితీ.

షడ్రుచుల సమ్మేళనం

ఈ ఉగాదిలో మరో ప్రత్యేకత ఉగాది పచ్చడి అని చెప్పొచ్చు. దీన్ని షడ్రుచుల సమ్మేళనంగా పేర్కొం టారు. వేప పువ్వు, మామిడి కాయ, చింతపండు, బెల్లం, ఉప్పు, మిరపకాయల కలయికతో జీవితంలోని కష్టన ష్టాలు, సుఖదుఃఖాలను.. జీవిత పరమార్థాన్ని ఉగాది పచ్చడిలో ఇమిడి ఉన్నట్లు పండుగ తెలియ జేస్తుంది. పండుగను ఆదివారం నిర్వహించేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లా వాసులు అంతా సిద్ధమయ్యారు. శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలికి.. విశ్వావసు నామసంవత్సరానికి స్వాగతం పలికనున్నారు.



ఉప్పలపహాడ్ శివారులో ఎండిపోయిన మొక్కజొన్న

కన్నీళ్లే మిగిలాయి..

రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతి కొచ్చే సరికి సాగుకు నీరందక పంటలెండుతుంటే గుండె తరక్కుపోతున్నది. పంట సాగుకు ఎకరాకు రూ. 30 చొప్పున మూడు ఎకరాల్కొ మొక్క జొన్న సాగు చేయగా రెండు బోర్లలో నీరు అడుగంటి పోవడంతో చేతికందిన పంట కళ్ల ముందే ఎండి పోతుంటే కన్నీళ్లు ఆగడం లేదు. డబ్బులన్నీ మట్టిలో పోసినట్లు అయింది. పంటలు నష్టపోయిన రైతులను ఈ ప్రభుత్వం ఆదుకుందనే నమ్మకం లేదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంట పెట్టుబడి కోసం ఎకరాకు రూ.10 వేలు ఇచ్చేది. ఇప్పుడున్న ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వడం లేదు.

– దుబ్బ రవి, రైతు, ఇప్పపహాడ్, ఊర్కొండ మండలం

ప్రమాదంలో దెబ్బతిన్న కారు, బైక్‌లు

ఎర్రవల్లి చౌరస్తాలో కారుబీభత్సం

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 29 : ఎర్రవల్లి చౌర స్తాలో శనివారం రాత్రి కారు బీభత్సం సృష్టించింది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. హైదరా బాద్ నుంచి కొండేరు వైపు వెళ్తున్న కారు డ్రైవర్ మద్దిలేటి గౌడ్ మద్యం మత్తులో అతివేగంగా వచ్చి చౌరస్తాలో నిల్చొని ఉన్న నాలుగు ద్విచక్రవా హనాలతోపాటు ఆటోను ఢీకొ ట్టాడు. దీంతో ఆటోలో ఉన్న హన్మంతు, కృష్ణకు తీవ్రగా యాల య్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో కర్నూల్ దవా ఖానకు తర లించారు. రోడ్డుప్రమా దానికి కార ణమైన కారు డ్రైవర్ మద్దిలేటి గౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు
వనపర్తి జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు